క్లుప్తంగా

పరామర్శ



పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఈశ్వర్

రామడుగు: మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన పాత్రికేయుడు చిలుముల రాజేందర్ తల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని శుక్రవారం సాయంత్రం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్ రావు, ఒరుగంటి రమణారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సన్నబియ్యంతో సహపంక్తి భోజనం



లబ్ధిదారు ఇంట్లో భోజనం చేస్తున్న సత్యప్రసన్న తదితరులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేటలో శుక్రవారం లబ్ధిదారు పొన్నం పుష్పలత –లింగస్వామిగౌడ్ ఇంట్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి సన్నబియ్యంతో సహపంక్తి భోజనం చేశారు. నాయకులు నేరెళ్ల కవితరాజు, గాయిత్రి, అజయ్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘం ఎన్నిక



సంబరాల్లో నూతన కార్యవర్గం

హుజూరాబాద్: పట్టణంలో కోర్టు ఆవరణలో శుక్రవారం హుజూరాబాద్ న్యాయవాదుల సంఘం ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా యతిపతి అరుణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎర్రోళ్ల రమేశ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా నూతల శ్రీనివాస్, కోశాధికారి బాగోతం కుమారస్వామి, సహాయ కార్యదర్శి పిట్టల రాజేశ్, లైబ్రరీ సెక్రటరీ చొడమల్ల భానుకిరణ్, కల్చరల్ స్పోర్ట్స్ సెక్రటరీ ఇరుమండ్ల జైపాల్, సీనియర్ ఈసీ మెంబర్ బండి రవీందర్, జూనియర్ ఈసీ మెంబర్ తునికి రవి, లేడీ ఈసీ మెంబర్ శ్రీరామ్ శిరీష ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ సభ్యులు భూమిరెడ్డి, జేమ్స్, అమరేందర్ రెడ్డి, సత్యనారాయణ తెలిపారు.

మహనీయుల స్ఫూర్తితో పోరాటాలు



మాట్లాడుతున్న ముకుందరెడ్డి

మానకొండూర్: మహనీయుల పోరాట స్ఫూర్తితో వర్గ, సామాజిక పోరాటాలను ఉధృతం చేద్దామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి అన్నారు. సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని సదాశివపల్లి, మానకొండూరు రైస్‌మిల్ ఆపరేటర్లు, హమాలీలతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 170 ఏళ్ల క్రితమే పూలే దళిత, బలహీన వర్గాలపై కొనసాగుతున్న సామాజిక అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. రైస్‌మిల్ ఆపరేటర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు భద్రయ్య, ప్రధాన కార్యదర్శి గట్టు సతీశ్, హమాలీ యూనియన్ అధ్యక్షుడు సంపత్, నాయకులు పోచయ్య, దండు నర్సయ్య, రమేశ్, వెంకటేశ్, సమ్మయ్య, శ్యామ్, తిరుపతి, రాజు, రాములు, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన



సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

గన్నేరువరం: అర్హులకు కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయడం జరుగుతోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలో కొత్త రేషన్ కార్డులపై జరుగుతున్న సర్వేను ఏఎస్‌వో బుచ్చిబాబు, సివిల్ సప్లయ్ డీటీ సురేందర్ పరిశీలించారు. ఆర్‌ఐ రజినీకాంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతిపై వెళ్తున్న అధికారికి సన్మానం

హుజూరాబాద్: మండలంలోని చిన్నపాపయ్యపల్లి గ్రామ ప్రత్యేకాధికారి మహమ్మద్ రషీద్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా మాజీ సర్పంచ్, గ్రామపంచాయతీ సిబ్బంది ఆయనను శుక్రవారం శాలువాతో సత్కరించారు.

దారిపై ధాన్యం



కొత్తగట్టులో రోడ్డుపై ధాన్యం



గొల్లపల్లిలో..

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు, గొల్లపల్లి గ్రామాల్లో జాతీయ రహదారిపై రైతులు వరిధాన్యం ఆరబోశారు. ట్రాక్టర్ల ద్వారా వడ్లను తీసుకొచ్చి రోడ్డుపై ఆరబోస్తుండగా ఇప్పటికే కొన్ని చోట్ల వస్వే దారి మళ్లించడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



రామడుగు: రామడుగు మండలం వెలిచాల గ్రామానికి బైపాస్ గుండా వెళ్లే రహదారిలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో రోడ్డు పాడవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మరమ్మతులు చేయడం లేదని, దీంతో రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి లీకేజీకి మరమ్మతు చేయాలని వెలిచాల గ్రామానికి చెందిన కాడె నర్సింగం కోరారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శారోన్, ఏఈ, మిషన్ భగీరథ, రామడుగు, సెల్: 63099 54418

'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' విజయవంతం చేయాలి

• ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

తిమ్మాపూర్: ఎమ్మెల్యే ఆన్‌వీల్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. శుక్రవారం మండలంలోని మహాత్మానగర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రజల చెంతకే వెళ్లి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్న ఉద్దేశంతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు తోడ్పాటునందించాలన్నారు. ప్రత్యేక యాప్ ద్వారా ప్రజల విన్నపాలను పరిష్కరించేందుకు రోజుకు మూడు గ్రామాలకు ప్రత్యేకంగా తయారు చేయించిన వాహనంలో అధికారులతో కలిసి వెళ్లడం జరుగుతుందన్నారు. డిప్యూటీ ఇంజినీర్లు రవిప్రకాశ్, మంజులా భార్గవి, తహసీల్దార్లు విజయ్‌కుమార్, కె.వరలక్ష్మి, బత్తుల భాస్కర్, ఎంపీడీవోలు విజయ్‌కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్, వై.శశికళ, డిప్యూటీ తహసీల్దార్లు సమ్మయ్య, నర్సింహచారి, గోపాల్, సత్యనారాయణ, ఏఈలు సురేందర్‌రెడ్డి, స్నేహజ్యోతి, వ్యవసాయ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గావ్ చలో.. బస్తీ చలో

ఇల్లందకుంట: మండలంలోని చిన్నకోమటిపల్లి గ్రామంలోని శుక్రవారం బూత్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు దక్కుతాయన్నారు. సతీశ్, తిరుపతి, శేఖర్, సాయి, రవి, వెంకటేశం, రామస్వామి పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసమే పాదయాత్ర

గంగాధర: రాజ్యాంగ పరిరక్షణ కోసమే జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ పాదయాత్ర అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పాదయాత్రలో ఎమ్మెల్యే పాల్గొనగా, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏఐసీసీ పిలుపు మేరకు చొప్పదండి నియోజకవర్గంలో గడపగడపకు పాదయాత్ర నిర్వహిస్తామని పేర్కొన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్, వెలిచాల తిర్మల్ రావు, రాజగోపాల్ రెడ్డి, మండలాధ్యక్షుడు పురమల్ల మనోహర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్రలో ఎమ్మెల్యే సత్యం, పార్టీ శ్రేణులు

ఐదు గ్రామాల్లో పాదయాత్ర

శంకరపట్నం: మండలంలోని ఐదు గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పాతయాత్ర చేపట్టారు. మండలంలోని గొల్లపల్లి, కొత్తగట్టు, లింగాపూర్, మెట్‌పల్లి, ఆముదాలపల్లిలో నిర్వహించిన పాదయాత్రలో మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బస్వయ్య, నాయకులు పాల్గొన్నారు.

తులం బంగారం ఇంకెప్పుడిస్తరు..?

• ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్: తులం బంగారం హామీ అమలయ్యేది ఎప్పుడని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో 607 మంది కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే ప్రజలు లబ్ధి చెందుతున్నారని, ప్రస్తుత ప్రభుత్వం ఈ పథకాలను కొనసాగించడం సంతోషకరమన్నారు. ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి కమీషన్లకు కేంద్రంగా రాష్ట్ర పరిపాలన నడుస్తోందని విమర్శించారు. నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, అధికారులను కోరినట్లు వివరించారు. నీరు ఇవ్వకుంటే ఊరుకునేది లేదన్నారు. జమ్మికుంట, వీణవంక పీఏసీఎస్ చైర్మన్‌లు సంపత్, విజయ్‌భాస్కర్, జమ్మికుంట మార్కెట్ చైర్మన్ స్వప్న సదానందం, ఆర్డీవో రమేశ్‌బాబు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి



మానకొండూర్: పోషణ్ పక్వాడ గురించి వివరిస్తున్న సీడీపీవో శ్రీమతి

మానకొండూర్/రామడుగు/శంకరపట్నం/గంగాధర: గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని సీడీపీవో శ్రీమతి అన్నారు. మానకొండూర్ మండలం గంగిపల్లిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ సందర్భంగా శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గర్భిణి నుంచి, రెండేళ్ల వరకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. మెడికల్ ఆఫీసర్ సల్మాన్, సీహెచ్‌వో రాజ్‌నాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు. రామడుగు మండలం వెదిర అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభలో కూరగాయల సంత కార్యక్రమం నిర్వహించారు. గంగాధర ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి నర్సింగరాణి కూరగాయల ప్రాముఖ్యతను వివరించారు. ఎంపీడీవో రాజేశ్వరి, వైద్యాధికారి పవన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలం ధర్మారం అంగన్‌వాడీ కేంద్రంలో పరిసరాలు, చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ అరుణ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. గంగాధర మండలం మల్లాపూర్, నడింపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ రేణుక, స్పెషల్ ఆఫీసర్ శివనాగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



రామడుగు: కూరగాయల సంత కార్యక్రమంలో అధికారులు తదితరులు

రాగంపేట రైతులను ఆదుకోవాలి

చొప్పదండి: లక్షలు వెచ్చించి వ్యవసాయ బావులు తవ్వుకుంటున్న రైతులు పంటలు చేతికి వచ్చే సమయంలో ఎండిపోతుండటం బాధాకరమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని రాగంపేటలో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతుండటంతో శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నీళ్లు రాక చెట్లతో నిండిపోయిన డీ–83ఏ ఉపకాలువను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతుల పంటలు ఎండిపోతుంటే స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎల్లంపల్లి పైప్‌లైన్ స్లోయిస్ ద్వారా 200 ఎకరాలకు, స్థానిక కుంటలు నింపడం ద్వారా మరో 500 ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మొగిలి మహేశ్, సింగిరెడ్డి కృష్ణారెడ్డి, శ్రవణ్‌కుమార్, సారయ్య, కోటేశ్, కిట్టుగౌడ్, సుదర్శన్‌రెడ్డి, భూంరెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

పూలే జయంతి



చిగురుమామిడి: వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు



చొప్పదండి: పూలే జయంతోత్సవాల్లో ఎమ్మెల్యే, నాయకులు

చొప్పదండి మండలం ఆర్నకొండలో వేర్వేరుగా జరిగిన జ్యోతిరావుపూలే జయంతోత్సవాల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, తదితరులు పాల్గొన్నారు. మానకొండూర్ మండలం పచ్చునూర్, కొండపల్కల గ్రామాల్లో, శంకరపట్నం మండలం కేశవపట్నంలో పూలే చిత్రపటానికి నివాళి అర్పించారు. మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. చిగురుమామిడి మండలం ఉల్లంపల్లిలో యువ ప్రతిభ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో మధుసూదన్ పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని సూపర్ బజార్ రోడ్డులో పూలే జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గందె రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరయ్యారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు సందెల్ల వెంకన్న, చందుపట్ల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణంలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లూరి కిషోర్, విద్యార్థులు నివాళి అర్పించారు. ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.రమేశ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఇల్లందకుంట మండలకేంద్రంలో కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో నాయకులు నివాళి అర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



హుజూరాబాద్: మాట్లాడుతున్న కమిషనర్ సమ్మయ్య



చొప్పదండి: నివాళి అర్పిస్తున్న కృష్ణారెడ్డి



జమ్మికుంట: నివాళి అర్పిస్తున్న నాయకులు, విద్యార్థులు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

హుజూరాబాద్/మానకొండూర్: హుజూరాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 120 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మేనేజర్లు కరుణాకర్, మనోజ్, వైద్య సిబ్బంది ఉన్నారు. మానకొండూర్ మండలం అన్నారంలో సన్‌షైన్, స్టార్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు సురేశ్, రక్షిత గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. మాజీ సర్పంచ్ బొట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చొప్పదండి: పట్టణంలోని వారసంతలో దారుల్‌ఖైర్ సొసైటీ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నాగరాజు ప్రారంభించారు. జహీరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లం పానకం ధ్వంసం

శంకరపట్నం: మండలంలోని కల్వల గ్రామంలో శుక్రవారం 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 2 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. సారా తయారీదారు శివరాత్రి మల్లయ్యపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

సమాచారం: నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తిమ్మాపూర్: మండలంలోని అల్గునూరు ట్రాన్స్‌కో పరిధిలో తిమ్మాపూర్, మహాత్మానగర్, అల్గునూర్, ఎల్ఎండీకాలనీల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ వీరాచారి తెలిపారు. సబ్‌స్టేషన్ మెయింటనెన్స్‌లో భాగంగా ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

మానకొండూర్‌లో..

మానకొండూర్: మండలంలో పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ లక్ష్మణాచారి తెలిపారు. గట్టుదుద్దెనపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, చెంజర్ల, కొండపల్కల సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరాఫరా నిలిపివేస్తామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

వీణవంక మండలంలో..

వీణవంక: మండలంలోని వీణవంక, పోతిరెడ్డిపల్లి 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో మరమ్మతు దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేశ్ తెలిపారు. వీణవంక, నర్సింగాపూర్, లస్మక్కపల్లి, రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, శ్రీరాములపేట, కొత్తపల్లి, అచ్చంపల్లి, కొండపాక, హిమ్మత్‌నగర్, పోతిరెడ్డిపల్లి గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

శంకరపట్నం పరిధిలో..

శంకరపట్నం: మండలంలోని తాడికల్, కన్నాపూర్ సబ్‌స్టేషన్‌ల మరమ్మతు పనులు చేస్తున్నందున శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సంపత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని తాడికల్, అంబాల్‌పూర్, ఇప్పలపల్లి, కరీంపేట, చింతగుట్ట, వంకాయగూడెం, కేశవపట్నం, మక్త, కన్నాపూర్, ముత్తారం, ధర్మారం, అర్కండ్ల గ్రామాల్లో ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

జమ్మికుంట పరిధిలో..

జమ్మికుంట: మాచనపల్లి సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా పట్టణంలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం, హుజూరాబాద్ మేన్ రోడ్, దుర్గా కాలనీ, అంబేద్కర్‌కాలనీ, హౌజింగ్‌బోర్డు కాలనీలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టౌన్ ఏఈ ఆనంద్ తెలిపారు. వినియోగదారులు, వ్యాణిజ్య, వ్యాపారులు సహకరించాలని కోరారు.

ఉచిత పశు వైద్య శిబిరం

మానకొండూర్: పీవీ నర్సింగరావు పాలిటెక్నిక్ కాలేజ్, కరీంనగర్ జాతీయ సేవా పథకంలో భాగంగా శుక్రవారం మండలంలోని లలితాపూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ పాడి పశువుల పెంపకంలో రైతులు తీసుకోవాల్సిన మెలకువలు, జాగ్రత్తలు వివరించారు. 75 పశువులకు చికిత్స చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, కరీంనగర్ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ కార్తీక, డాక్టర్ వినీత, డాక్టర్ అరవింద్‌రెడ్డి, సిబ్బంది మమత, పోచయ్య, మల్లయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.